ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. : 29.08.2025 సమయం : 1810 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలు రేపు ప్రారంభమవుతాయి.
2. కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి సంబంధించి అన్ని వివరాలను శాసనసభ సమావేశాల్లో సమర్పించే అవకాశం కల్పించాలని బి.ఆర్.ఎస్ శాసనసభ్యులు - స్పీకర్ గడ్డం ప్రసాద్ ను అభ్యర్థించారు.
3. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల రాష్ట్రంలో దెబ్బతిన్న రవాణా వ్యవస్థ పునరుద్ధరణకు సుమారు 374 కోట్ల రూపాయలు నిధులు అవసరమని పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అంచనా వేసింది.
4. ఎల్లుండి ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణి ద్వారా ప్రసారమయ్యే మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోది దేశ విదేశాల్లోని ప్రజలతో తమ మనసులోని మాటను పంచుకుంటారు.

శాసనసభ సమావేశాలు

రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలు రేపటి నుంచి ప్రారంభమవుతున్నాయి. ఉదయం పది గంటల 30 నిమిషాలకు ఇరు సభలు సమావేశమవ్వాలని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆదేశించారు. ఈ సమావేశాలు ఎన్ని రోజులు కొనసాగుతాయనే అంశాన్ని సభా వ్యవహారాల సంఘం రేపు నిర్ణయిస్తుంది. ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విధంగా కాళేశ్వరం ప్రాజెక్టు సమీక్షా నివేదికను, రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిస్థితులపై సభలో చర్చ జరిగే అవకాశం వుంది. సమావేశాల నేపథ్యంలో శాసనసభ పరిసరాల్లో పోలీసులు గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇలా ఉండగా, బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీకి చెందిన ఎమ్.ఎల్.ఏలు, ఏమ్.ఎల్.సీలతో రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు సమావేశమై, సభలో ప్రస్తావించాల్సిన అంశాలపై చర్చించారు. అలాగే బి.ఆర్.ఎస్ అధినేత కె.చంద్రశేఖరరావు, పార్టీ ఎమ్.ఎల్.ఏలు, ఎమ్.ఎల్.సీలు, సీనియర్ నేతలతో సమావేశమై అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు.

ఎమ్.ఎస్.ఎల్ / డెస్క్

ASSEMBLY

రేపు తెలంగాణ రాష్ట్ర శాసనమండలి, శాసనసభ సమావేశాలు ప్రారంభమవనున్న నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు అధికారులతో నిర్వహణ, భద్రత, తదితర అంశాల గురించి ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశాలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్ అధికారులను ఆదేశించారు. సమావేశాల సందర్భంగా సభ్యులకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేందుకు ప్రభుత్వ విభాగాలు, అధికారులు అందుబాటులో వుండాలని చెప్పారు. వినాయకచవితి ఉత్సవాలు, నిమజ్జనానికి సంబంధించిన ర్యాలీల దృష్ట్యా భద్రతాపరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని స్పీకర్ – పోలీసు అధికారులను ఆదేశించారు. శాసనసభ, శాసనమండలి సజావుగా సాగేందుకు రాష్ట్ర ప్రభుత్వం

అన్ని విధాలా సహకారం అందిస్తుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు హామీ ఇచ్చారని అధికార ప్రకటన తెలియజేసింది.

PN

BRS

రేపు ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల సందర్భంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకానికి సంబంధించి అన్ని వివరాలను సమర్పించేందుకు తమకు అవకాశం కల్పించాలని బి.ఆర్.ఎస్ శాసనసభ్యులు – స్పీకర్ గడ్డం ప్రసాద్ ను అభ్యర్థించారు. ఇందుకు సంబంధించి బి.ఆర్.ఎస్ విప్ కె.పి.వివేకానంద, ఎమ్.ఎల్.ఏ డి.సుధీర్ రెడ్డితో కూడిన ప్రతినిధి బృందం స్పీకర్ కు వినతిపత్రాన్ని సమర్పించింది. ప్రధాన ప్రతిపక్ష హోదాలో తెలంగాణ ప్రయోజనాలకు సంబంధించిన ఈ కీలక అంశంలోని అన్ని విశేషాలను ప్రజల ముందు వుంచవలసిన బాధ్యత బి.ఆర్.ఎస్ కు వుందని వారు పేర్కొన్నారు.

PN

రేవంత్ రెడ్డి – విద్య

పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషనల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు ప్రొఫెషనల్ కోర్సులు అందిస్తున్న విద్యా సంస్థల్లో అవకతవకలను అరికట్టవచ్చన్నారు. ముఖ్యమంత్రి ఈరోజు హైదరాబాద్ లో విద్యాశాఖపై ఈరోజు సమీక్ష నిర్వహించారు. విద్యా శాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మరుగుదొడ్లు, ప్రహారీల నిర్మాణాన్ని ఇతర

విభాగాలు చేపట్టడం సరికాదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ నిర్మాణాల నాణ్యతప్రమాణాలు, నిర్మాణ పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనానికి గానూ ఒకే విభాగం కింద ఉండాలన్నారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని రేవంత్ రెడ్డి సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని చెప్పారు.

పిఎన్

**BREAK**

ఆకాశవాణి వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ airnews_hyd ని ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

DAMAGE

రాష్ట్రంలో ఇటీవల కురిసన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న రహదారులను తక్షణ మరమ్మత్తులు చేపట్టేందుకు 374 కోట్ల రూపాయలు ఖర్చు కాగలవని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అంచనా వేసింది. ఈరోజు అధికారులతో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ టెలికాన్ఫరెన్స్ నిర్వహించగా, రాష్ట్రంలోని 12 వందల 91 రోడ్లు, కల్వర్టులు, ఇతర ఆస్తులు దెబ్బతిన్నాయని అధికారులు – మంత్రికి తెలియజేశారు. తాత్కాలిక పనుల కోసం 22 కోట్ల 71 లక్షల రూపాయలు అవసరమవుతాయని, అదేవిధంగా సంపూర్ణ రిపేర్ పనులకు 352 కోట్ల రూపాయలు నిధులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు. భారీ వర్షాల వల్ల రాష్ట్రంలోని 22 గ్రామాలకు రోడ్డు అనుసంధానం పూర్తిగా తెగిపోయింది. ఆయా గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన అనుసంధానాన్ని పునరుద్ధరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పాడుపడ్డ ఇళ్లు, పురాతన భవంతులలో నివసించే వారిని తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని మంత్రి అనసూయ ఆదేశించారు. దెబ్బతిన్న రహదారుల పునరుద్ధరణ దిశగా

తక్షణ మరమ్మత్తులకు 53 కోట్ల 76 లక్షలు, శాశ్వత మరమ్మత్తు పనులకు 11 వందల 57 పాయింట్ 46 కోట్ల రూపాయలు అవసరం కాగలవని రోడ్లు, భవనాల శాఖ అంచనా వేస్తోంది. మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, నిర్మల్ జిల్లాలకు చెందిన సీనియర్ అధికారులు, డివిజనల్ ఇంజనీర్లతో - రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈరోజు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

PN

సీతక్క (సౌండ్ బైట్)

ములుగు జిల్లాలోని జగ్గన్నపేటలో 35 లక్షల రూపాయల నిధులతో అంతర్గత సి సి రోడ్లు నిర్మాణ పనులను, 33/11కెవి  విద్యుత్ ఉప కేంద్రం భూమి పూజను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి  అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలిసి ఈ రోజు శంకుస్థాపన చేశారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్లతో అంగన్వాడీ కేంద్రాలు, అంతర్గత సీసీ రోడ్లు మొదలైన పనులను గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్నామని అన్నారు.

(సౌండ్ బైట్ సీతక్క)

పిటిసి ములుగు

రాజన్న సిరిసిల్ల (సౌండ్ బైట్)

మేజర్ ధ్యాన్ చందు స్ఫూర్తితో క్రీడాకారులు క్రీడలు రాణించాలని,  భారత దేశ హాకీ గొప్పదనాన్ని ప్రపంచ వ్యాప్తంగా తెలియజేసిన మహా క్రీడాకారుడని, రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి అజ్మీర రాందాస్ అన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి  అజ్మీర రాందాస్ మాట్లాడుతూ....

(సౌండ్ బైట్)

పిటిసి రాజన్న సిరిసిల్ల

ACB

తెలంగాణ అవినీతి నిరోధక శాఖ – ACB ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలోని షెడ్యూల్డ్ కులాల బాలికల హాస్టల్ లో, నారాయణపేట సింగరేణి క్రాస్ రోడ్డు వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలల వద్ద ఆకస్మిక తనఖీలు చేపట్టింది. లీగల్ మెట్రాలజీ ఇన్స్పెక్టర్, శానిటరి, ఆహార ఇన్స్పెక్టర్లు, ఆడిటర్ తో కూడిన ACB బృందాలు విద్యార్థులకు అందుతున్న ఆహారం, పారిశుద్ధ్య సౌకర్యాలు, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి, హాస్టల్ లోని రికార్డులు, తదితరాలను పరిశీలించింది. సోదాల సందర్భంగా కొన్ని అవకతవకలను బృందాలు కనుగొన్నాయి.

PTC/YB

MANN KI BAAT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ నెల 31న ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 125వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

NSD

**CLOSING**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం *7* గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

**<u>ASSEMBLY:</u>**Ahead of the Telangana State Legislative Assembly and Council sessions beginning tomorrow, Speaker Gaddam Prasad Kumar, Council Chairman Gutta Sukhender

Reddy held a high-level review meeting with top State government and police officials on management, facilities, and security arrangements. On the occasion, the Speaker Gaddam Prasad Kumar directed officials to ensure smooth conduct of sessions. He asked government departments to promptly provide information sought by members and to make concerned officials available during discussions. He further instructed police department to take all precautions for security, especially in view of Vinayaka Chavithi festivities and immersion processions. Council Chairman Gutta Sukhender Reddy emphasised that all departments must work in coordination, appoint nodal and liaison officers and send answers to pending questions without delay. Chief Secretary Ramakrishna Rao assured complete cooperation from the government and coordinated efforts to facilitate smooth fuctioning of both Houses, an official statement said. The meeting was attended by Special Chief Secretary (Home) Ravi Gupta, State DGP Dr Jitender, ADG (Law & Order) Mahesh Bhagwat, Hyderabad Additional CP (Law & Order) Vikram Singh Mann, Cyberabad and Rachakonda police Commissioner Avinash Mahanthi, attended among others. PN 18

**MET:** AIMIM president Asaduddin Owaisi and leaders of Markazi Milad Juloos Committee here met Chief Minister Revanth Reddy today and urged him to ensure free electricity supply to ancient mosques on the occasion of Eid-e-Milad Un Nabi. The delegation also urged chief minister to take steps to decorate ancient mosques and dargahs on the occasion of Milad Un Nabi on September 5. He also urged Chief Minister to permit processions to be organised on September 14, a CMO release said. The delegation also included AIMIM leader Akbaruddin Owaisi.PN 7

**BRS:** BRS legislators urged Speaker Gaddam Prasad to allow them for a detailed presentation on Kaleshwaram Lift Irrigation Scheme during Assembly session beginning from tomorrow. A delegation comprising BRS Whip KP Vivekananda, MLA D Sudheer Reddy and others, called on the Speaker and submitted a petition in this regard. In the representation, the BRS said it was its duty as main Opposition party to place facts before the people on issues vital to Telangana's interests, the BRS delegation said. PN 7

-

**WEATHER:** Heavy Rainfall very likely to occur at isolated places in Adilabad, Komaram Bheem Asifabad, and Nirmal districts of Telangana. Thunderstorm accompanied with Lightning and Gusty winds very likely to occur at isolated places in ALL districts of Telangana in next 24 hours. A yellow alert has been issued today and tomorrow. Thunderstorm accompanied with Lightning and Gusty winds very likely to occur at isolated places in many districts of Telangana. Strong Surface winds very likely to occur at isolated places in Khammam, Nalgonda, and Suryapet districts of Telangana in next 48 hours. PN 8

**DAMAGE:** The Panchayat Raj and Rural Development department has estimated 374 crore rupees expenditure to take up repairs immediately to the damaged roads and culverts in the monsoon fury the State witnessed. In a teleconference held with the officials today. The officials informed Panchayat Raj Minister Danasari Anasuya that as many as 1291 instances of roads, culverts and other structures were damaged across the State. According to the Officials, an amount of 22.71 crore rupees is required for temporary repairs while permanent repairs would cost 352 crore rupees. Due to rains, road network connecting 22 villages was completely damaged. The minister directed officials to restore road connectivity to villages on war footing

basis. Residents living in dilapidated houses and occupants in old structures be immediately shifted to safe places, she instructed the officials. The Roads and Buildings (R&B) Department has estimated an 53.76 crore rupees expenditure to take up temporary repairs and 1,157.46 crore rupees for permanent reconstruction of damaged road infrastructure. According to officials, the rains have caused a severe toll on road network across the State. Engineers across 37 divisions identified 794 vulnerable points with damage to 1,039 km of road stretches. R&B Minister Komatireddy Venkat Reddy held a teleconference today with senior officials and divisional engineers after widespread damage was reported from Medak, Sangareddy, Kamareddy, Rajanna-Sircilla and Nirmal districts.A major disruption was reported on NH-44 near Kamareddy and Nirmal, where floodwaters hampered traffic flow. The Minister directed that clearance measures be expedited and traffic restored at the earliest. PN 22

**CYBERABAD:** Cyberabad Joint Commissioner of Police, Traffic, Dr. Gajarao Bhupal today conducted a coordination meeting with various school principals and management representatives to discuss traffic-related issues arising from school transportation. The key issues discussed during meeting included heavy traffic near schools and 'U' turns during peak hours which needs immediate attention. Officials urged school management to encourage more students to use school buses instead of private cars to reduce vehicle rush. PN

**ACB:** Telangana Anti-Corruption Bureau (ACB) conducted surprise checks at the Government Scheduled Castes Development Department Girls Hostel in Ramannapet in Yadadri Bhuvanagiri district and Telangana Social Welfare Residential School and Junior College for Boys at Singareni crossroads in Narayanpet Town. The ACB teams were assisted by Inspector Legal Metrology, Sanitary Inspector, Food Inspector and Auditor to check the quality, quantity of the food, sanitation conditions, strength particulars of the students, records of the hostels. During the searches, some irregularities were noticed. PTC/YB 8

**KV:** The 36th Regional Level Youth Parliament Competition 2025 was held at PM Kendriya Vidyalaya Tirumalagiri in Secunderabad. The event witnessed enthusiastic participation of students from eight Kendriya Vidyalayas of Hyderabad Region. Approximately 480 students showcased their debating skills and parliamentary conduct. The event was inaugurated by former IAS officer and Ex-MLA Dr. Jayaprakash Narayan. In his speech Jayaprakash narayan emphasized the importance of nurturing youth to think critically and reason with a rational mind. Assistant Commissioner, KVS Regional Office P. Anuradha, Principal K Chandrashekar and Principal, PM SHRI KV Bolarum Veena Rote participated. PN

**IMMERSIONS:** As preparations intensify for Ganesh idol immersions on 5$^{TH}$ of next month the Hyderabad City Police have announced comprehensive security and logistical arrangements across the city. Nine cranes have been put in place at key immersion points, including the Hussainsagar, Mir Alam tank, Rajanna Bavi, and NTR Stadium, with plans to increase the number to 40 by the final day. The Khairatabad Ganesh is expected to attract large crowds, prompting authorities to tighten surveillance and prevent stampedes. DESK 7

**LEAD ASSEMBLY:** The Monsoon Session of State Assembly will commence from tomorrow. Telangana Governor Jishnu Dev Varma has summoned the Assembly and Legislative council to meet at 10.30 AM. However the duration of the sessions will be decided after the House meets. The Judicial Commission report on Kaleshwaram and the BC reservations bill debate is likely to

dominate session. Chief Minister Revanth Reddy is expected to lead the charge, tabling the PC Ghose Commission report on the Kaleshwaram project, portraying former Chief Minister Chandrashekhar Rao as the man behind its 'failure', and also pushing the Bharatiya Janata Party (BJP) into a corner with a debate on the 42% reservations to Backward Classes (BCs) in the local body polls. The shortage of urea, damage caused by the current spell of heavy rains and BC quota in local body polls are also likely to be debated. MIDDAY 12

**PM-MANN KI BAAT**:Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani at 11 AM on Sunday. It will be the 125th episode of the monthly radio programme. The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. Akashvani will broadcast the programme in regional languages immediately

after the Hindi broadcast. NSD

**HEADLINES**

1. The Monsoon Session of State Assembly will commence from tomorrow.
2. BRS legislators urged Speaker Gaddam Prasad to allow them for a detailed presentation on Kaleshwaram Lift Irrigation Scheme during Assembly session beginning from tomorrow.
3. The Panchayat Raj and Rural Development department has estimated 374 crore rupees expenditure to take up repairs immediately to the damaged roads and culverts in the monsoon fury the State witnessed.
4. Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani at 11 AM on Sunday.